# సగటు మనిషి
# సచ్చిదానందం

"జాకెట్టు లోంచి తెల్లగా....దానిపై నల్లగా...."

"అయ్యబాబోయ్" అనుకున్నాడు సచ్చిదానందం అది కంటపడగానే.

"ఎలా? ఇప్పుడేం చెయ్యడం?" ఎదురుగా వచ్చి నించున్నాయి రెండు ప్రశ్నలూ

"అవును. ఏం చెయ్యాలి?" ఏదో ఒక చెయ్యకతప్పదు మరి.

సచ్చిదానందం ఒక్కసారి తన చేతికే చూసుకున్నాడు. మళ్ళీ 'ఆ అమ్మాయి జాకెట్టు ....లోపల....'లోపల?' సచ్చిదానం ఒళ్లు ఒక్కసారి లోపలనించి చలిజ్వరం వస్తోందా అన్నట్లు ఒణికింది. ముచ్చెమటలు పట్టకపోయినా పట్టివస్తే 'ఫీల్' అయాడు.

అవును మరి. సచ్చిదానందం మని మానవాతీతుడేం కాదు. అంత సాహస చెయ్యడానికి. ఎంతైనా మామూలు మని అయినా ప్రవరాఖ్యుడంతటివాడే అలా అం పోతే ఆ దృశ్యం కంటబడ్డ సచ్చిదానంద గలేంకానో ఆ మాత్రం ఊహించుకోలేమూ

సచ్చిదానందం తన ఇంద్రియాలనన్నింటి జయించిన మహర్షి అంతకంటే కాదు. వెధ కర్మ ఒక్కొక్కప్పుడు సచ్చిదానందం నో అతను చెప్పినట్టు విని చావదాయె. 'ఒద్దు ఒద్దు' అని చెప్తున్నా అనొద్దన్న మాట పు క్కన అని మరీ వస్తుంది. లేనిపోని జట్టి తెచ్చి నెత్తిమీద పెడుతుంది. అందుకేనేపై పాపం సచ్చిదానందానికి ముప్పై ఏ వాడే అయినా అనుభవాలతో పండిపోయి అరవై ఏళ్ళవాడికి చెల్లదన్నట్లు నెత్తిమీ ఒక్క వెంట్రుక కూడా మిగలకుండా బ తలై పోతోంది. "బావ తలకి నూనై రాయవు. అదేం పతివ్రతవే అక్కయా నువ్వు?" అని సుశీల అన్నప్పుడు.

"ఒసే. చూడు చూడు. ఆ నెత్తిమీ సూర్యకిరణాల నాట్యం. మినీ రవీంద్ర భా తేవ్!" అని రాధ ప్రక్కవాళ్ళతో చెప్పి గల్లున నవ్వినప్పుడు సచ్చిదానందంకి సుశీలని రాధని, ఆ నవ్వినవాళ్ళని, సుశీల అక్కయ్యని, చుట్టూ ఉన్నవాళ్ళని....వీళ్ళు. వాళ్ళు ఏమిటి? ఈ ప్రపంచాన్నంతటినీ నరికిపారెయ్యాలని పించింది. బట్టతల పోలిక ఇచ్చిన తన తండ్రి మీద కోపం వచ్చింది; బట్టతలకి మందేమిటి పొమ్మన్న డాక్టరుమీద కోపం వచ్చింది; తనని పుట్టించిన ఆ దేముడిమీద కోపం వచ్చింది. చివరకి విగ్గుపెట్టుకునే మాత్రం ధైర్యంలేని తనమీద తనకే ఒచ్చింది కోపం.

కోపతాపాలకి అతీతుడేం కాదు సచ్చిదానందం—ఆఫ్టరాల్ అందరిలాగే అతనూ మామూలు మనిషాయె!

ఇంద్రియనిగ్రహం లేని సచ్చిదానందం ఇంద్రియాలు ఒక్కసారి ...ఒక్క క్షణం స్తంభీకరించిపోయాయి. సచ్చిదానందం భగవద్గీత చదవడు; స్థితప్రజ్ఞుడు కాదు; అక్కడనించి వెళ్ళిపోతేనైనా ఆ జాకెట్టు....అందులో తెల్లని బేగ్రౌండ్....దానిమీద నల్లగా ...ఆ దృశ్యం బారినుంచి తప్పించుకోవచ్చని తాపత్రయం పాపం! కాని ఏం చేస్తాడు? కాళ్ళు, కళ్ళు కూడా అక్కడినించి కదలనంటుంటే?

పాపం! చివరకి వాటికీ అతన్ని చూస్తే, అతని బలహీనత చూస్తే జాలేసినట్టుంది. వాటిలో అవే నవ్వుకుంటూ 'పోనీలే పద' అన్నాయి. అలా మూడో వరసవరకూ మెల్లిగా, బరువుగా పడ్డాయి అడుగులు.

అయితేనేం అతని ఆ మగబుద్ధికి మాత్రం ఎప్పుడూ బుద్ధిలేదు. ఆడవాళ్ళని చూడగానే ఆ అనుమానాలెందుకురా అని లక్షసార్లు చెప్పాడు సచ్చిదానందం. అయితే ఆ బుద్ధి ఈమధ్య గడ్డి కూడా తినడం లేదాయె. దానితో ఆకలి ఎక్కువైందో ఏమో మరీ రెచ్చిపోతోంది. అయినా పాపం! మగ బుద్ధి మరేం చేస్తుంది?

"అదిగో... అటునించి నాలుగో అమ్మాయి అదేమిటి అలా చూస్తోంది ఇటూ అటూ? ఏమిటి చెప్మా కథ?....ఆ....అద్దదీ....అలా చెప్పు. ఆఫ్టరాల్ పదేళ్ళ సర్వీసోయ్! ఊర్కేనే పోతుందా? అంతమాత్రం తెలుసుకోలేననుకున్నావ్. ఎవడనుకుంటున్నావో వీడు....సచ్చిదానందం ...ఏం అల్లాటప్పా అనుకున్నావా?" సచ్చిదానందం తన వీపుమీద తనే "శాభాష్" అని తట్టుకున్నాడు ఊహా ప్రపంచంలో. "అదిగదిగో....జాగ్రత్త మిస్సయిపోగలవు. మెల్లి....గా దిగుతోంది చెయ్యి స్లో మోషన్ పిక్చరులా. నడుంమీద ఒక్క సెకండు ఆగింది. పమిట కిందనించి మెల్లి మెల్లిగా పొట్టమీదకి పోయింది. అక్కడ.... అక్కడ?....అదేమిటి ఆ తడమడం?" సచ్చిదానందం కాళ్లు మళ్ళీ హఠం వేశాయి. ఒక ప్రక్క అక్కడ ఏం జరిగిపోతోందో అని ఒకటే క్యూరియాసిటీ. పోనీ సరిగ్గా చూద్దామా అంటే అంత ధైర్యం ఏడ్చి చావదు గదా?

"అసలు సంగతి అది కాదు లేరా? అటు ప్రక్క తిరిగి సూటిగా ఆ అమ్మాయివైపు.... అదే....ఆ అమ్మాయి చేస్తున్న .... చేయబోతున్న దానివైపు చూపేమే అనుకో. అప్పుడు వెంటనే ఆట కట్టయిపోదూ? ఇంక అప్పుడు మనం ఏం కాను? మన రిసెర్చి ఏం గాను? అందుకేనోయ్ సమయానుకూలంగా ప్రవర్తించాలి అని ఎప్పటికప్పుడు నేను చెప్తుంటా. ఒక్కనాడు గ్రహించావ్? నువ్వెంత? నీ బోడి సలహా ఎంత? అన్నట్టే కదా ఉంటావ్. పోన్లే ఇప్పటికీ మించిపోయిందేమీ లేదు కాని ఇప్పుడు నీ అతి తెలివితేటలు ఉపయోగించక కొంచెం నే చెప్పినట్టు విను చాలు, మనకి కావలసింది కంటపడుతుంది. అయినా, అంత అహం కూడదోయ్!" సచ్చిదానందం కొంచెం మందలించాడు తన మనసుని. ఏ మూడ్‌లో ఉందో ఏమో ఇట్టే శిరసావహించింది ఆ సలహాను.

'చెయ్యి అక్కడే తచ్చాడి తచ్చాడి మెల్లిగా మళ్ళీ బయటికి వచ్చేసింది. 'అదీ అలారా ఎవడనుకున్నావో వీడు....ఎవడో కాదు సచ్చిదానందం. అక్షరాలా సచ్చిదానందం'. మరోసారి మనసులోనే భుజం తట్టుకున్నాడు సచ్చిదానందం.

ఏమైనా సరే ఈ విషయాలని అలా విడిచి పెట్టకూడదనుకున్నాడు.

'లోపలికిపోయిచూడాల్సిందే' అందిమనసు.

"ఛీ! పిరికిపందా! మగాడివి కాదూ? ఆమాత్రం ధైర్యం లేదూ? ఆడదాన్ని చూడ

చావలి మణిశాస్త్రి

గానే అలా వణికిపోతావేమిటయ్యా. షేమ్! షేమ్! పురుషలోకానికే షేమ్ నీలాంటి వాడు మగజాతిలో పుట్టడం!'' మనసు మరీ చులకనగా మాట్లాడింది.

సచ్చిదానందానికి మళ్ళీ దేముడిమీద కోపం వచ్చింది తనని ఆడదానిగా పుట్టించనందుకు.

''పోనీ అక్కడెక్కడో ఆపరేషన్లు చేసి మగవాళ్ళని ఆడవాళ్లుగా చేస్తారుట వెళ్తే ఏం పోయిందో?'' మెరుపులా వచ్చిన ఆలోచన మెరుపులాగే మాయం అయింది.

ఈగని తోలుకునేందుకు నెత్తిమీద చెయ్యి పెట్టుకుంటే బట్టతల వెక్కిరించింది.

''సచ్చిదానందం! ఆడదానివౌవ్తావా? అవవోయ్! నాకూ ఎన్నాళ్ళనించో మనసుగా ఉంది ఆడవాళ్ళ నెత్తెక్కాలని. బట్టతల సచ్చితానందమ్మ....హహ్హ హహ్హహ్హ .... గొప్పగా ఉంటుంది లేవోయ్. కొత్త బ్యూటీ!'' బట్టతల వెక్కిరించింది.

గతుక్కుమన్నాడు సచ్చిదానందం. అవును బట్టతలని ఎవడు తీసిపారెయ్యగలడు? ''తప్పదురా తండ్రీ! ఈ జన్మకి ఈ మగబతుకు. కనీసం ఈ బట్టతలని భరించడానికైనా మగవాడిగా ఉండకతప్పదు.''

''మగవాడైతే మరి ధైర్యం ఉండాలి.'' మెల్లిగా నచ్చచెప్పుకున్నాడు సచ్చిదానందం తనకి తాను.

ఆ నాలుగో అమ్మాయి దగ్గరకి వెళ్ళాడు. ముచ్చటించాలనుకున్న నాలుగు మాటలూ చాలా ప్రయత్నించి ఐక్యరాజ్య సమితిలో 'స్పీచ్'కి కూడా అంతజాగ్రత్తగా ప్రిపేర్ అవరేమో. అంతబాగా ఏర్చికూర్చి మరీ అన్నాడు.

ఆ అమ్మాయి కళ్ళు చక్రాల్లా తిరిగాయి. ఆడవాళ్ళకి శక్తినంతటినీ ఆ కళ్ళల్లోనే సుమా పెట్టాడు ఆ దేముడు.

ఆజాకెట్టు....అందులో. అక్కడికివచ్చాడు.

''ఏమిటోయ్ నిజంగా నువ్వు మా సచ్చిదానందంవేనా? నేను నమ్మలేకుండా ఉన్నాను సుమా! అనుకున్నవి రెండూ ఇట్టే చేసేశావు! భేష్ సచ్చిదానందం! ఎట్లీస్ట్ నువ్వు మగవాణ్ణనిపించుకున్నావ్!'' అభినందించింది సచ్చిదానందం మనసు.

విజయగర్వంతో శ్రీ కృష్ణదేవరాయల్లా అడుగులు వేసుకుంటూ 'షేవ్ చేసేసుకున్నా' మీసం మెలిపెట్టుకున్నట్టు ఫీల్ అవుతూ అడుగుపెట్టాడు సచ్చిదానందం ఆ గదిలోకి.

''సచ్చిదానందంగారూ! ఏమిటండీ? వీళ్ల చెప్తున్నది నమ్మమంటారా?''

ఈ లోకంతోకి వచ్చాడు సచ్చిదానందం.



ఎదురుగా ముకుందరావుగారు—ప్రిన్సిపాల్. ఆ పక్క ఆ కళ్లు తిప్పిన ఆడపిల్లలు.

''ఇదిగో వాళ్ల రిటెన్ కంప్లెయింట్ ఇస్తామంటున్నారు వి.పి.కి. వాళ్ళకి ఎపాలజీ, ఇచ్చారా సరే. లేకపోతే ఇదేదో పెద్ద ఇష్యూ అయేటట్టే ఉంది. నా సలహా ఇక్కడికిది ఏదో సర్దేసుకోవడం మంచిది. నలుగురి నోళ్ళల్లోనూ పడేకంటే.'' ముకుందంగారు ముక్తసరిగానే అన్నారు.

సచ్చిదానందం చుట్టూ ఉన్న గది గిరగిరా తిరిగిపోయానట్లయింది. అలా అథఃపాతాళానికి వెళ్ళిపోయి మరి తిరిగిరాకపోతే బాగుణ్ణనిపించింది. కాని వాళ్ళమ్మ భూదేవి కాదుగా.... జానకమ్మాయె!

కళ్ల ఎదురుగానే మీసం కరిగిపోయింది. మగతనం మాయం అయింది. పౌరుషం చచ్చింది. ఆత్మ ఘోషించింది. అయినా తప్పలేదు. అంత మగవాడూ ఆడపిల్లలని దేహీ అన్నాడు. పొరపాటయిందన్నాడు. 'ఐ డింట్ మీన్ ఇట్' అన్నాడు. అనుకున్నదొక్కటీ, అయింది మరొక్కటీను.

అంతే కదుటోయ్! లోకం తీరే అంత. ముప్పై ఏళ్ళయి ఈ భూమ్మీద ఉంటూ ఈమాత్రం నేర్చుకోలేనివాడివి ఏమని తయారయ్యావోయ్ పది మందికి పాఠాలు నేర్పే పంతులుగా. బడిపంతులుకి కూడా బతకడం రావాలి నాయనా! నల్లప్రింటుతో ఉన్న తెల్ల రుమాలు....అక్కడ కాకపోతే మరెక్కడ పెట్టుకుంటుందయ్యా ఆ అమ్మాయి. అబ్బాయేం కాదుగా పేంటుజేబులో పెట్టుకుందుకు? అయినా కడుపుమీద గోక్కుందుకు కూడా నీకు ఎక్స్ప్లనేషనా ఎంత ఇన్వెజిలేటరువైతే మాత్రం?

మగబుద్ధిని పోనిచ్చుకున్నావు కాదు కదా? అయినా ఆడవాళ్లని చూస్తే అంత అనుమానం కూడదు సుమా! అక్కడికి ఆ మగజాతంతా 'సచ్చిదానంద మూర్తు'లే అయినట్లు!

పద్మభూషణ్లూ, పరమ వీరచక్రాలూ నీకోసం ఏం కాచుక్కూచోడం లేదు నాయనా! మరమ్మత్తుకు పూనుకుంటే మన కాళ్లే విరుగుతాయ్!

''సచ్చిదానందం! ఆఫ్టరాల్ నువ్వు నగటు మనిషివి. మానవాతీత వ్యవహారాలకి పోతే మరింత జోరుగా క్రింద పడతావోయ్! నీ చుట్టూ ఉన్న లోకంతోపాటే నువ్వూను....'' మనసులో ఎవరిదో ఉద్బోధ.

సగటు మనిషి సచ్చిదానందం సగం చచ్చి అడుగు వేశాడు.

★